GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 31-8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# మగువ నీకేది రక్షణ...?

- అన్ని శాఖలలో నిరంతర వేధింపులకు గురవుతున్న మగువలు
- అడపాదడపా చర్యలతో ఫలితం శూన్యమా
- పలుకుబడితో తప్పించుకుంటున్నావారు మరెందరో
- మగువల కోసం ఎన్ని చట్టాలు వచ్చినా ఫలితం శూన్యమేనా?
- మగువలు మగవారితో సమానత్వం మాటలకేనా
- వేధింపు కేసులోమరొక వ్యవసాయ అధికారి సస్పెండ్



**తుంగతుర్తి క్రైమ్ మిర్రర్**

మగువలకు అడుగడుగునా వేధింపులు జరుగుతున్న మచ్చుకే కొన్ని మాత్రమే బయటకు తెలుస్తుంది తెల్వని ఘోరాలు మరెన్నో పేరుకే చట్టాలు మగువలను రక్షించడంలో విఫలమవుతున్నవా. ఇకనైనా ప్రభుత్వాలు కన్ను తెరిచి కట్టుదిట్టంగా మగువలకు రక్షణ కల్పించే విషయంలో బలమైన చట్టాలు చేసి తీసుకురావాలని ప్రజల అభిప్రాయం

విషయంలోకి వెళ్తే తుంగతుర్తి నియోజకవర్గంలోని మహిళా ఉద్యోగి ని వేధింపు విషయంలో

మిగతా 2లో



2లో

# పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం.. అభినందనీయం..

- ఆర్.కె హాస్పిటల్, కామినేని హాస్పిటల్, చావా ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు
- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ...
- ప్రతీ ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించుకోవాలి...
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, ఆగస్టు 30, (క్రైమ్ మిర్రర్):**

పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని లక్కారం జయశ్రీ ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామ్ రెడ్డి ఆధ్వర్యంలో పురపాలక సంఘం పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి ఆర్.కె హాస్పిటల్, కామినేని హాస్పిటల్, చావా ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో 123వ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా

# అప్పుల బాధతో భర్తను చంపిన భార్య

**కత్తితో గొంతుకోసి ఆత్మహత్యాయత్నం**

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 30 : అప్పుల బాధతో భర్తను చంపిన భార్య%ొా%.తాను ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించి%ొా% దవాఖానలో చికిత్స పొందుతున్న ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ొా% గుంటూరు జిల్లా యుత్నంగి గ్రామానికి చెందిన ఆల్లే రామకృష్ణారెడ్డి(45)కి హైదరాబాద్‌లోని అడ్డగుట్టకు చెందిన రమ్యకృష్ణ (38)తో 2007లో వివాహమైంది. వీరు నగరంలోని కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లో నివాసం ఉంటున్నారు. రామకృష్ణారెడ్డి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ%ొా%గత కొద్ది కాలంగా పలు వ్యాపారాలు చేసి అప్పులపాలయ్యాడు. ఇటీవల హొటల్ వ్యాపారం చేసి నష్టపోయాడు. సుమారుగా రూ.50లక్షల వరకు అప్పులు కావడంతో భార్యాభర్తలు ఇంటినుంచి బయటకు వెళ్లడానికి కూడా ఇబ్బందులు పడుతూన్నారు. పెండ్లి జరిగి 18ఏండ్లు అయినా పిల్లలు కాలేదన్న బాధ ఆ దంపతులను వేధిస్తోంది. అప్పుల బాధ ఓ వైపు పిల్లలు కాలేదన్న బాధ మరోవైపు.. దీంతో వీరిద్దరూ చనిపోవాలని నిర్ణయించుకున్నారు. శనివారం భార్య రమ్యకృష్ణ కత్తి తీసుకుని%ొా%.భర్త రామకృష్ణారెడ్డి మెడ, కడుపులో కోయగా తీవ్ర రక్తస్రావం జరిగి మృతి చెందాడు.



# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నిధులతో రెండు హాస్టల్ భవనాల నిర్మాణం






(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... నిరంతరం పట్టణ పరిశుభ్రతలో ప్రాధాన్యం చూపిస్తూ శ్రమిస్తున్న పురపాలక సంఘం పారిశుద్ధ కార్మికులు చౌటుప్పల్ పట్టణ ప్రజలను కంటికి రెప్పల కాపాడుతూ పట్టణాన్ని పరిశుభ్ర పరచడంలో ముఖ్యపాత్ర పోషించి వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్నటువంటి కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం మొట్టమొదటిసారిగా చూస్తున్నానని అన్నారు. ప్రజలకు సేవ చేసే వ్యక్తులకు వైద్య శిబిరం నిర్వహించడం మంచి శుభ పరిణామం అన్నారు. మున్సిపల్ కార్మికులు బాగుంటేనే పట్టణ ప్రజలు బాగుంటారన్నారు. ప్రభుత్వమే అన్ని చేయాలంటే కాదని ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ తో సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. తాను శాసనసభ్యుడుగా కాకుండా ఒక స్నేహితుడిగా, వ్యక్తిగా ప్రతి ఒక్కరికీ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మానవసేవయే మాధవసేవ అని అన్నారు. పదవి అనేది శాశ్వతం కాదని, మన వ్యక్తిత్వం సేవ చేయాలనే గుణం కలిగి ఉండటం శాశ్వతమన్నారు. మున్సిపల్ సిబ్బందికి ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినటువంటి మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామ్ రెడ్డిని, చావా ఫౌండేషన్ వారిని, వైద్యులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభినందించారు. అలాగే పారిశుధ్య కార్మికులకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా కూడా తన




వంతు సాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులైన 30 మందికి తన చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. అనంతరం వైద్య బృందం మున్సిపల్ కార్మిక సిబ్బందికి వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులను అందజేశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్స్ బృందాన్ని మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామ్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో వీరబాయి, మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, అధికారులు, ఆర్పీ లు పాల్గొన్నారు.

# మగువ నీకేది రక్షణ...?



(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం తుంగతుర్తి మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ సస్పెండ్ కాగా శనివారం నూతనకల్ మండల వ్యవసాయ అధికారి మురళి బాబు ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తున్నట్లు శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. వీరిద్దరూ కలిసి తుంగతుర్తి మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ విస్తరణాధికారిగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని ఆమె ఉంటున్న ఇంటి వద్దకు వెళ్లి గురువారం రాత్రి ఫోన్ లో మాట్లాడుతూ మెసేజ్ లు చేస్తూ వేధింపులకు గురి చేశారని మహిళా ఉద్యోగి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ విచారణ జరిపి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై విచారణ నిర్వహించి వెంటనే నివేదిక సమర్పించాలని ఆయన జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఎవరైనా మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వేధింపులకు గురిచేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గణేశ్ మండపాల్లో జాగ్రత్తలు పాటించాలి

## నగర సీపీ సీవీ.ఆనంద్

గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూసుకోవాలని, మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్ సూచించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సౌత్‌జోన్, నార్త్‌జోన్‌లో ఉన్న పలు వినాయక మండపాలను శనివారం సీవీ.ఆనంద్ సందర్శించారు. నార్త్‌జోన్ డీసీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీవీ.ఆనంద్ మాట్లాడుతూ విగ్రహాల దొంగతనం వంటి నేరాలను నివారించడానికి స్థానిక పోలీసులు, వాలంటీర్లు నిరంతరం నిఘా ఉంచాలని చెప్పారు. సమస్యలు సృష్టించే వ్యక్తులు, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల నుంచి వచ్చే విగ్రహాల వాహనాలకు సరైన పోలీసు ఎస్కార్ట్ ఉండేలా చూడాలని తెలిపారు. రాత్రిపూట విగ్రహాల వద్ద వాలంటీర్లు, నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. గతంలో గణేశ్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జరిగిన లోటుపాట్లపై చర్చించి, శాంతిభద్రతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. గణేశ్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేందుకు అవసరమైన కార్యాచరణపై చర్చించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఆ తర్వాత గణేశ్ మండపాల వాలంటీర్లు, నిర్వాహకులతో సీవీ.ఆనంద్ ప్రత్యేకంగా మాట్లాడారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, వర్షాలు పడుతున్నందున ఉత్సవాల్లో జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. మండపాల వద్ద భద్రతపై ఆయన ఆరా తీశారు. నిమజ్జనానికి సంబంధించి కూడా కమిషనర్ మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో సీపీ వెంట సౌత్‌జోన్ డీసీపీ స్నేహామెహ్రా, నార్త్‌జోన్ డీసీపీ రశ్మిపెరుమాల్, ఎస్బీ డీసీపీ అపూర్వరావు, ట్రాఫిక్ డీసీపీ రాహుల్‌హెగ్డే, టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర, పలువురు పోలీసు అధికారులు ఉన్నారు.



# నిద్రిస్తున్న వ్యక్తిని కొట్టి చంపిన వ్యక్తి అరెస్ట్

**24 గంటల్లో కేసును చేదించిన నల్లగొండ పోలీసులు.**

**అభినందించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.**

**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):** తలపై గాయాలతో చనిపోయిన వ్యక్తి మర్డర్ కేసు, నల్లగొండ జిల్లాలో సంచలనంగా మారింది. ఈ కేసును సవాలుగా తీసుకున్న నల్లగొండ పోలీసులు, మర్డర్ జరిగిన 24 గంటల్లోనే చేదించి, బలా నల్లగొండ పోలీసులు అనే విధంగా నిరూపించారు. ఇక నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణంలో ఈ నెల 28న, ఉదయం 6 గంటల సమయంలో స్థానికుల సమాచారం మేరకు, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కాలేజ్ పక్కన ఉన్న, అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద నిద్రిస్తున్న, నాంపల్లి మండలం, వడ్డపల్లి గ్రామానికి చెందిన చింతకింది రమేష్(40) అనే వ్యక్తి, గాయాలతో మరణించి ఉన్నాడని తెలుసుకున్న నల్లగొండ వన్ టౌన్ పోలీసులు రంగంలోకి దిగారు. మృతుడు బావ అయిన భూష్పాక వెంకటయ్య పిర్యాదు మేరకు, నల్గొండ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆదేశానుసారం నల్గొండ పోలీసులు మూడు బృందాలుగా విడిపోయి విచారణ జరిపారు. ఈ క్రమంలో క్లూస్ టీమ్స్, సిబ్బంది సహాయంతో నేర స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడ లభించిన సమాచారం, ఆధారాలతో, చుట్టుపక్కల ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లతో 24 గంటల్లో నేరస్థుడిని పట్టుకున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రెహమాన్ బాగ్ లోని, ధమాకా బజార్ దగ్గర నిద్రిస్తున్న నిందితుని, వన్టౌన్ పోలీస్ సిబ్బంది పట్టుబడి చేసి విచారించగా, నేరస్తుడు తాను చేసిన నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు.

**అసలు జరిగినది ఏమిటి..!**

కర్ణాటక రాష్ట్రానికి చెందిన షేక్ సిరాజ్, నెల రోజుల క్రితం ఇతనికి తెలిసిన హుస్సేన్ అనే వ్యక్తి దగ్గర లారీ క్లీనర్ గా పని చేస్తున్నాడు. ఒక రోజు లోడ్ తీస్కొని, నల్గొండ నుండి వెళ్తున్న సమయంలో అతను డ్రైవర్ తో గొడవపడగా, డ్రైవర్ లారీ నుండి అతనిని నల్లగొండలో దింపేసి వెళ్ళిపోయాడు. అప్పటి నుండి నల్గొండ పట్టణంలో ఉంటూ, అన్నపూర్ణ క్యాంటీన్ వద్ద ఐదు రూపాయల భోజనం చేస్తూ, చుట్టుపక్కల అడుక్కుంటూ, క్యాంటీన్ వద్దే పడుకునేవాడు. ఇదే క్రమంలో తేదీ గురువారం రాత్రి 10



గంటల సమయంలో, అతను పడుకునేటటువంటి స్థలములో అతని పట్టాలోనే నిద్రిస్తున్న, చింతకింది రమేష్‌ని చూసి నిద్రలేపాడు. తాను రోజు నిద్రించే ప్లేస్‌లో ఎందుకు పడుకున్నావని అడుగగా, మృతుడు రమేష్ తాగిన మైకంలో ఈ ప్లేస్ నీఅయ్యదా..? నువ్వు ఎవడివి నన్ను అడిగేది అంటూ, గొడవకు దిగి చేతితో కొట్టి, గొంతు పట్టుకొని చంపుతానని నెట్టేసి బెదిరించగా, అక్కడి నుండి అతను వెళ్ళిపోతాడు. తను రెగ్యులర్ గా పడుకునే స్థలంలో పడుకొని, తననే తిట్టి, కొట్టినందుకు అవమానంగా భావించిన కక్ష్య పెంచుకొని సిరాజ్, ఎలాగైనా రమేష్ ను ఏదో ఒకటి చేయాలని, ఒక గంట తర్వాత మృతుడి వద్దకు వచ్చి, అతను నిద్రిస్తున్నది గమనించి, పక్కనే ఉన్న మొనదేలిన ఒక గ్రానైట్ రాయిని తీస్కొని, రెండు చేతులతో మృతుడి తలపై బలంగా కొట్టాడు. అనంతరం రాయిని దొరకకుండా కాలేజీ గోడ వెనక విసిరేసి, అక్కడ నుండి పారిపోతాడు. విచారణలో నిందితుడు నేరం ఒప్పుకోగా, అతడు నేరానికి ఉపయోగించిన బండ రాయిని చూపించగా, ఆ రాయి స్వాధీనం చేసుకొని, పోలీసులు అతడిని కోర్టు ముందు హాజరుపరిచారు. ఇట్టి కేసును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ సీరియస్ గా తీసుకొని, వెంటనే స్పందించి ఇచ్చిన ఆదేశాల మేరకు, నల్లగొండ డిఎస్పీ కె.శివరాంరెడ్డి ఆధ్వర్యంలో, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి బృందాలతో, కేవలం 24 గంటలలోపు కేసును చేదించి, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన నల్గొండ డిఎస్పీ కె.శివరాం రెడ్డిని, వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డిని, ఎస్సై వెంకట్ నారాయణనని, ఏఎస్ఐ వెంకట్ యాదవ్, సిబ్బంది రబ్బాని, షకీల్, శ్రీకాంత్, శంకర్, జానకి రాములు, సైదులును జిల్లా ఎస్పీ అభినందించారు.

# భువనగిరి మండల వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- **నాగిరెడ్డిపల్లి నందనం గ్రామాల మధ్యనున్న జాతీయ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలి**
- **భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలి**
- **సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**

**భువనగిరి, ఆగష్టు 30(క్రైమ్ మిర్రర్)** మండల వ్యాప్తంగా ఉన్న లింకు రోడ్లు, కాలువల పైన బ్రిడ్జిలు, మురికి కాలువలు, వీధిలైట్లు లాంటి ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగిరెడ్డిపల్లి నందనం గ్రామాల మధ్యన జాతీయ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేపట్టాలని, మండలంలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని ప్రభుత్వానికి సూచించారు. ´నివారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు మండల వ్యాప్తంగా గ్రామాలలో పేరుకపోయినా ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ వాగ్దానాలను అమలు చేయాలని ధర్నా నిర్వహించిన అనంతరం వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ తహశీల్దార్ కి మెమోరం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టుకు రూ.500 కోట్లు కేటాయించి తక్షణం పూర్తి చేసి అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని అన్నారు. మండలంలోని అనాజిపురం, హన్మాపురం, చీమల కొండూరు, ముస్తాలపల్లి, బస్వాపురం గ్రామాలకు సంబంధించిన లింకు రోడ్ల సమస్యను పరిష్కరించాలని అన్నారు. అనాజిపురం జంపల్లి మధ్యన ఉన్న చిన్నేరు వాగు పైన, బస్వాపురంలోని ఉసిల్ల వాగు పైన, ముత్తిరెడ్డిగూడెం లోని బస్వాపురం కాలేశ్వరం కాలువ పైన బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఇంకా గ్రామాలలో ఇల్లు లేని పేదలు పెద్ద ఎత్తున ఉన్నారని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను రాజకీయాల కతీతంగా ఇవ్వాలని సూచించారు. బస్వాపురం ప్రాజెక్టు ద్వారా వివిధ గ్రామాల మధ్య నుండి వెళ్తున్న కాల్వకు తూములు ఏర్పాటు చేసి అన్ని గ్రామాల చెరువులను నింపాలని అన్నారు. ముస్తాలపల్లి గ్రామంలో ఇళ్లపై నుండి ఉన్న విద్యుత్తు లైన్లను తొలగించాలని, ఇంకా గ్రామాలలో పెన్షన్లు రానివారికి, రేషన్ కార్డులు వారికి వెంటనే ఇవ్వాలని, ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయాలని కోరారు. స్థానిక తహసిల్దార్ సమస్యలపై ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా రాజకీయ పార్టీలకు సమావేశాలు జరిపి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను, ఆందోళనను ఉధృతం చేస్తామని నర్సింహ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, మోట ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, అబ్దుల్లాపురం వెంకటేష్, మధ్యపురం బాల్ నర్సింహ, మండల నాయకులు వడ్డెబోయిన వెంకటేష్, మచ్చ భాస్కర్, ఎదునూరి వెంకటేష్, బండి శ్రీను, బొల్లెపల్లి స్వామి తోపాటు శ్రీను, మల్లేష్, ఐలయ్య, క్రాంతి, గణేష్, అంజమ్మ, పద్మ పాల్గొన్నారు.



# తూరక కాశ అభివృద్ధి కై కృషి చేస్తా....

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 30(క్రైమ్ మిర్రర్):** మౌలానా అక్బర్ ఖాన్ సాబ్ ఆధ్వర్యంలో తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ శనివారం ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, బారిష్టర్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని కలిశారు. రాష్ట్రవ్యాప్తంగా తూరక కాశలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను గురించి వివరించారు. తురక కాశలను ప్రభుత్వాలు గుర్తించడం లేదని, తమను ఆదుకోవాలని కోరారు. తురక కాశ సమస్యల గురించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ... తురక కాశలను తప్పకుండా ఆదుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తురక కాశలకై ఎంపీ నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహీం,రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రంజాన్ సహాబ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షేక్ కరీం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు షేక్ మౌలానా, తదితరులు పాల్గొన్నారు

# వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

**చిట్యాల క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ముత్యాలమ్మ గూడెం నందు వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం జరిగినది ఇట్టి కార్యక్రమానికి అన్న ప్రసాద దాతలుగా కంచర్ల వెంకటేశ్వర్లు, కంచర్ల ఈశ్వరయ్య అన్నదానం చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి , వనమా వెంకటేశ్వర్లు,జగిని బిక్షం రెడ్డి, గంట శ్రీనివాస్ రెడ్డి, జిట్ట చంద్రకాంత్ , శ్రీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు.శంకర్, కృష్ణ, భాను, శేఖర్, మల్లేష్, నరసింహ, అశోక్, అశోక్, శ్రీకాంత్, ధ్రువ కుమార్, గణేష్, ప్రశాంత్, శివ, కార్తీక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన వాగ్దానం అంబేద్కర్ అభయహస్తం(దళిత బంధు) వెంటనే అమలు చేయాలి



**దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి**

**కెవిపిఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండమడుగు నర్సింహ డిమాండ్**

**భువనగిరి, ఆగష్టు 30(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో దళితులకు ఇచ్చిన వాగ్దానం అంబేద్కర్ అభయహస్తం (దళిత బంధు) స్కీమును 12 లక్షలగా నిర్ణయించి ఇస్తామన్న వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని, దళితులపై దాడులను అరికట్టాలని కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భువనగిరి పట్టణంలోని కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితులకు ఇస్తున్న దళిత బంధు పథకాన్ని అదనంగా పెంచి కొనసాగిస్తామన్న వాగ్దానం నీటి మూటగా మిగిలిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో దళిత బంధు పేరు మార్చి అంబేద్కర్ అభయస్తం పేరుతో రూ. 12 లక్షలు ఇస్తామన్న వాగ్దానాన్ని ఇప్పటికైనా అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో సాంక్షనైన వాటిని విడుదల చేసి ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వం నుండి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలయ్య స్కీములను పూర్తిగా రద్దు చేశారని నేటి కాంగ్రెస్ ప్రభుత్వమన్న యాక్షన్ ప్లాన్ విడుదల చేసి దళితుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. దేశంలో, రాష్ట్రంలో దళితుల పైన రోజురోజుకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. బిజెపి మనువాద ప్రభుత్వం రాజ్యాంగంలో ఉన్న దళితులకు సంబంధించిన హక్కులను, చట్టాలను ఎత్తివేయాలనే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రక్షణ చట్టం తేవాలని, కులాంతర వివాహితులకు ఇవ్వాల్సిన పారితోషకాన్ని మూడు సంవత్సరాలుగా ఇవ్వడం లేదని వెంటనే ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. ఇండస్ట్రియల్ ద్వారా అమలయ్యే స్కీముకు గత ఐదు సంవత్సరాలుగా సబ్సిడీ విడుదల చేయకపోవడంతో దళిత, గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సబ్సిడీని విడుదల చేసి ఆదుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు దళితులకు ఇచ్చిన ఏఒక్క వాగ్దానం అమలు కావడం లేదని పేరుకే పథకాలు కొనసాగిస్తామని ఆర్భాటాలు చేస్తున్నారు తప్ప అమలుకు నోచుకోవడం లేదని వాగ్దానాల అమలుకు రానున్న కాలంలో పోరాటాలను కొనసాగిస్తామని అందుకు దళితులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్ , గ్యార అశోక్, వడ్డేపల్లి యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, కంజర్ల అశోక్, జిల్లా కమిటీ సభ్యులు ఎటెల్లి నర్సింహ, కోట కిష్టయ్య, జంగంపల్లి, బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.



## వేలంలో లడ్డు దక్కించుకున్న ముస్లిం

**మతసామరస్యానికి నిదర్శనం సన్మానించిన ఉపాధ్యాయులు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మతసామరస్యానికి నిదర్శనంగా చిట్యాల లో గణేష్ లడ్డూను ఒక ముస్లిం దక్కించుకున్నారు. చిట్యాల పట్టణంలోని గ్రీన్ గ్రో పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద లడ్డు వేలం పాట శనివారం నిర్వహించారు. పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి సోను సోయల్ తండ్రి షేక్ అజీముద్దీన్ వేలంలో గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అజీముద్దీన్ మాట్లాడుతూ... గణపతి లడ్డు దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మతాలకు అతీతంగా స్నేహభావంతో ఒకరికొకరు పండుగల్లో పాలు పంచుకోవాలని అన్నారు. ప్రజలందరూ స్నేహభావంతో మెలగాలనేది తన అభిప్రాయమని, అలాంటి సబ్బుద్ధిని వినాయకుడు అందరికీ ప్రసాదించాలని పేర్కొన్నారు. మత సామరస్యానికి ప్రత్యేకగా నిలిచి వేలం లో పాల్గొని లడ్డూను కైవసం చేసుకున్న షేక్ అజీముద్దీన్ ను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోలా గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వినాయక చవితి అన్నదానానికి బియ్యం అందజేత

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని 1వ వార్డులో ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద ఏర్పాటు చేయనున్న అన్నదానం కార్యక్రమానికి బియ్యమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ జహంగీర్ పాతిమా 50 కిలోల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు మహమ్మద్ జాహెద్, మహమ్మద్ ఆసీఫ్, పాకాల చంద్రయ్య, పాకాల నర్సింహ, కొత్త స్వామి, బొమ్మగోని వెంకన్న, లోడే రామకృష్ణ, మామిడి స్వామి, బొమ్మగోని హరికృష్ణ, మణికంఠ, కొత్త రాజు తదితరులు పాల్గొన్నారు.





## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన

**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 30(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల చెందిన గుర్రం మనెమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి మృతురాలి కుటుంబానికి 5,000 రూపాయలు మాజీ వార్డ్ నెంబర్ ఉప్పరగోని యాదయ్య, రత్తిపల్లి యాదయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దూసరి వెంకటేష్ గౌడ్, రేవలపల్లి గోపాల్, శికిలమెట్ల హేమేందర్,కర్నాటి నవీన్, ఏపూరి శివయ్య, పల్లె ఆనంద్ గౌడ్, గుండమల్ల బలరాం, వివిధ పార్టీల నాయకులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, సూరపల్లి శ్రీనివాస్, దోర్నాల కృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాంకు శాసన మండలి సభ్యునిగా సిఫారసుపై హర్షం వ్యక్తం చేసిన కప్పాటి పాండురంగారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొ. కోదండరాంకు తిరిగి శాసనమండలి సభ్యునిగా గవర్నర్ కోటాకు మంత్రి వర్గం సిఫారసు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కప్పాటి పాండురంగా రెడ్డి. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఒక సందర్భంలో కెసిఆర్ కంటే మిన్నగా సబ్బండ వర్గాల ఉద్యమ నాయకుండి గా అభిమానం పొందిన ప్రొ. కోదండరాం పై బిఆర్ఎస్ ఎన్నికుట్రలు కుతంత్రాలు చేసిన న్యాయవాదులకు కోట్లరూపాయలు ఖర్చు చేసి సుప్రీం కోర్టు తీర్పుతో తాత్కాలిక పైశాచిక ఆనందం పొందినా, కాంగ్రెస్ ప్రభుత్వం శాసనమండలి సభ్యునిగా ప్రొఫెసర్ కోదండ రామ్ సార్ ని మరోసారి ప్రతిపాదిస్తూ తిరిగి గవర్నర్ ని కోరడం హర్షంచ దగ్గ విషయమని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ వర్గాలను, ముఖ్యంగా మేధావులకు నమ్మకాన్ని కలించే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని పాండురంగా రెడ్డి అన్నారు.

# జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో బైకు దొంగల అరెస్ట్

**22 బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**వివరాలను వెల్లడించిన బాలనగర్ ఏసిపి నరేష్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 30 (క్రైమ్ మిర్రర్) :** వరుసగా బైకు దొంగతనాలు చేస్తూ తప్పించుకు తిరుగుతున్న ముఠాను పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన శనివారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ మేరకు బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట సీఐ నరసింహ, డి ఐ నరేందర్ రెడ్డి లు శనివారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్లో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన జగద్గిరిగుట్టలోని ఓ వైన్ షాప్ వద్ద పార్కు చేసి ఉండగా తన 250 డ్యూక్ బైక్ దొంగతనానికి గురైందని గఫూర్ రాజా అనే వ్యక్తి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మెరుగు కేసు నమోదు చేసుకున్న పోలీసులు జగద్గిరిగుట్ట క్రైమ్ టీం దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీధర్ అనే వ్యక్తి అనుబనాస్పదంగా నెంబర్ ప్లేట్ లేని వాహనం కెటిఎమ్ బైక్ పై ప్రయాణిస్తుండగా అనుమానంతో అతని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా తనతోపాటు తన సహచరులు కౌశిక్ గౌడ్, కట్టా మణికంత, గుత్తుల శ్రీనివాస్ లతో కలిసి పలు దొంగతనాలకు పాల్పడినట్లు (బైకు చోరీలు) అంగీకరించాడు. దొంగిలించిన వాహనాలను షేక్ నాగూర్ వలి అనే వ్యక్తికి తెలిపారు. నిందితుడి సమాచారంతో మిగతా నిందితులను పట్టుకొని అరెస్ట్ చేశారు. వారి వద్దనుండి 22 బైకులను స్వాధీన పరుచుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసు అధికారులను బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి ప్రశంసించారు.





## ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో వినాయక మండపాలను సందర్శించిన దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (క్రైమ్ మిర్రర్) :** వినాయక చవితి సంధర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని వాంబే కాలనీ, ధరణి నగర్, పి.జె.ఆర్ నగర్ కాలనీ లలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుక్రవారం రాత్రి సందర్శించి గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించి వారి చేతులమీదుగా భక్తులకు అన్న ప్రసాదాలు సంతర్పణ చేశారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సంజీవ రెడ్డి, నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, శ్రీదేవి, శ్రీలత, ఎత్తరి శ్రీను, రాజు గౌడ్, భక్తులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించిన జిల్లా గణేష్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల ఆల్విన్ కాలనీ పేస్ 2, పీజేఆర్ నగర్, జయసెంకర్ కాలనీ, మహంకాళి నగర్, రాజీవ్ గాంధీ నగర్ వినాయక నవరాత్రుల సందర్బంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరేళ్ల శ్రీనివాస్ పట్వారీ శశిధర్ తో ఫాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ విఘ్నేస్వరుణ్ణి దర్శించుకొని తదనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రులు అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతోపాటు అన్నదానం కార్యక్రమంలో నేను పాల్గొనడం అదృష్టంగా భవిస్తూ మన అందరిపైన ఆ వినాయకుడి చల్లని చూపు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, శ్రీనివాస్ రాజు, అనిత, కృష్ణరెడ్డి, గుడ్ల శ్రీనివాస్, రవి, మజర్, మురళి, బాబ్జి, సూరిబాబు, దుర్గ లాలన్, సాయి, కార్తీక్, వెంకటకృష్ణ, రెహమాన్, షఫీ, హహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించిన పాపి రెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (క్రైమ్ మిర్రర్) :** గణాలకు అధిపతి అయిన గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాపి రెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 11 సి బ్లాక్ రోడ్డులో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక మండపానికి పాపి రెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలో పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులు వినాయక మండప పెద్దలతో కలిసి విఘ్నేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు విఘ్నేశ్వర స్వామినీ ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండలనీ కోరుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, మాయ రాజయ్య, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, మాయ బాలనర్సయ్య, తిరుపతి రెడ్డి, మల్లేశ్ యాదవ్, వంగూరి శరత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, స్వామి, మల్ల రెడ్డి, కె వెంకట్ రెడ్డి, శ్రవణ్ గుప్త, గుమ్మాల దామోదర్ రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, రమేష్, సి వీ రమణా రెడ్డి, కూర జగదీశ్వర్, సాయి నాథ్ రెడ్డి, మహేష్, బట్టు నర్సింహ రెడ్డి, వీరచారీ, సత్యనారాయణ రెడ్డి, రవి, నరసింహ, లక్ష్మణ్, చెన్న కేశవరెడ్డి, శ్రీను మేస్త్రి, ప్రభాకర్, శ్రీకాంత్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అఖిలపక్ష సమావేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:**చిట్యాల మండలం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నాడు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారము సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు గ్రామపంచాయతీ వారిగా రూపొందించిన ఓటర్ల ముసాయిద జాబితా పై మండల స్థాయిలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి సిపిఎం,సిపిఐఎం,బీఎస్పీ, నాయకులు పాల్గొన్నారు. ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ లో షెడ్యూల్ వివరాలు వివరిస్తూ గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాలను గ్రామపంచాయతీ వారిగా రూపొందించిన ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో తెలుపవలసిందిగా కోరినారు ఈ సమావేశంలో ఎంపీ ఓ సత్యనారాయణ,వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ ఎంసి చైర్మన్ కాటం వెంకన్న,బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, బిజెపి నాయకులు పొట్లపల్లి నరసింహ గౌడ్, సిపిఎం నాయకులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట నగేష్,సిపిఐ నాయకులు షరీఫ్,బిఎస్పి నాయకులు గ్యార మారయ్య కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








## మట్టి వినాయకుడికి నిమజ్జనం

**చౌటుప్పల్, ఆగష్టు 30(క్రైమ్ మిర్రర్):** మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే లక్ష్యంతో సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వినాయకుని నెలకొల్పాను కావున శనివారం సంగెం దగ్గర భీమలింగం లో మట్టి వినాయకుడికి నిమజ్జనం చేశాను ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టి వినాయకుడిని పూజించడం వల్ల మనకు ఎంతో పర్యావరణానికి హాని కలగకుండా ఉంటుంది కావున ప్రతి ఒక్కరు మట్టి వినాయకు లను పూజించాలని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సందీప్ తదితరుల పాల్గొన్నారు

## భక్తిని చాటుకున్న పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ప్రతి ఒక్కరు భక్తిని అలవర్చుకోవాలి అని మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ అన్నారు..మునుగోడు మండల కేంద్రంలోని భక్తమార్కండేయ దేవాలయముకు మునుగోడు మాజీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు 50 వేల రూపాయలతో కొనుగోలు చేసిన యాంపిల్ వైర్,సౌండ్ సిస్టం బాక్సులు అందజేసి తమ భక్తిని చాటుకున్నారు...శనివారం ఆలయములో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు తిరందాసు ప్రవీణ్ కుమార్ తీర్థప్రసాదాలు అందజేశారు...దేవస్థానం అధ్యక్షులు కొంగరి కృపానంద్ తోపాటు కమిటీ సభ్యులకు యాంపిల్ వైర్ సిస్టమ్ అందజేశారు...ఆలయ కమిటీ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ ను సన్మానించి జ్ఞాపికను అందజేశారు..ఆలయ అభివృద్ధికి సహకరించి తమ భక్తిని చాటుకున్న పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు..పాలకూరి నరసింహ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతుగా ఆలయాల అభివృద్ధికి తోడ్పడాలి అన్నారు.భక్తి భావంతో పండుగలు జరుపుకొన్నారు..ఆలయ కార్యదర్శి పగిడిమర్రి ప్రభాకర్,ప్రచార కార్యదర్శి రావిరాల కుమారస్వామి,పద్మశాలి సంఘం కార్యదర్శి మిరియాల వెంకటేశం పాల్గొన్నారు.



# నగదు రహిత లావాదేవీలపై రైతులకు అవగాహన




**జిల్లా సహకార బ్యాంక్ మునుగోడు**

**సైబర్ నేరాలకు గురికావొద్దు**

**సహకార బ్యాంక్ మేనేజర్ దీప్తి**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మోసపూరిత మాటలకు లొంగి రైతులు సైబర్ నేరాలకు గురికావొద్దు అని జిల్లా సహకార బ్యాంకు మునుగోడు మేనేజర్ దీప్తి అన్నారు..మునుగోడు మండల కేంద్రములో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో జిల్లా సహకార బ్యాంక్ ఆధ్వర్యములో రైతులకు ఆర్థిక అక్షరాస్యత,నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు..మేనేజర్ దీప్తి పాల్గొని అవగాహన కల్పించారు..స్వల్పకాలిక రుణాలపై కేంద్ర ప్రభుత్వం అందించే ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించారు. అప్పుపై 3 శాతం ఇంట్రెస్ట్ మాఫీ సక్రమంగా వడ్డీలు కట్టిన రైతులకు వర్తిస్తుందని,10 నిమిషాల్లో గోల్డ్ లోన్ అందించడం జరుగుతుందన్నారు. ఖాతాదారులు మరణించిన యెడల 2 లక్షల రూపాయలు ప్రమాద బీమా వర్తింపు చేస్తుందన్నారు..మండల ప్రజలు రైతులు ప్రతి ఒక్కరు సహకార బ్యాంక్ అందించే సేవలను వినియోగించుకోవాలని ,సలహాల కొరకు మునుగోడు బ్యాంక్ బ్రాంచ్ను సంప్రదించవచ్చు అన్నారు...బ్యాంక్ సూపర్వైజర్ నరేష్,సంఘం కార్యదర్శి పాలకూరి సుఖేందర్,సంఘం సిబ్బంది అశోక్ రెడ్డి,దుబ్బ పురుషోత్తం,స్వామినాథ్, లింగస్వామీ,శేఖర్, రాకేష్,మండల రైతులు పాల్గొన్నారు..



# సింగరేణి కాలరీస్ స్కూల్ పరిసరాల్లో పందుల స్వైర విహారం




**పెద్దపల్లి, క్రైమ్ మిర్రర్, ఆగస్టు 30 :** గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీ సింగరేణి కాలరీస్ హై స్కూల్ పరిసరాల్లో శనివారం పందులు స్వైర విహారం చేస్తున్నట్టు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. వ్యాధుల వ్యాప్తి భయంతో విద్యార్థుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సింగరేణి యాజమాన్యాన్ని వెంటనే సమర్థ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## నవజీవన్ నగర్ గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, ఆగస్ట్ 30 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో గణేష్ మండపంలో శనివారం ఆహ్వానం మేరకు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ కే రాజు పటేల్, కోశాధికారి దయానంద్, ఉపాధ్యక్షుడు రవీందర్, సీనియర్ అడ్వైసర్ సురేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సురేష్ సింఘానియా, ఆర్గనైజర్ సెక్రటరీ, ఆంజనేయులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ గుడ్ సెట్ రోడ్ లో బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శుక్రవారం రాత్రి బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, రాష్ట్ర కార్మిక నాయకుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గణనాధుని కోరడం జరిగిందని అన్నారు. అలాగే వినాయక మండపాల వద్ద ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అధ్యక్షులు, గురజాల రమేష్, బాలకృష్ణ, బాలు, కన్న, కాలనీ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ మహా గణనాథుడి సేవలో కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా గణనాథుడిని కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి, తెలంగాణ బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి ఉత్సవ సమితి సభ్యులతో కలిసి వారిని ఘనంగా సత్కరించి బొజ్జ గణపయ్య మహా ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ ఆ మహా గణనాథుడి ఆశీస్సులు దేశ ప్రజలందరిపై ఉండాలని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరింత శక్తిని ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి ఆలే భాస్కర్, యువ మోర్చా జాతీయ నాయకులు బద్దం మహిపాల్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు, బడంగ్ పేట్ కార్పొరేషన్, మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు మరియు హిందూ సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యానగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**కోదాడ, ఆగస్టు 30 (క్రైమ్ మిర్రర్):** నాలుగవ రోజు పట్టణంలోని విద్యానగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండపం వద్ద మహిళలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎర్నేని కుసుమ వెంకటరత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కపూజా కార్యక్రమాలు విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రజలు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నామని ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమంలో 4 వేల మంది పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. మా విద్యానగర్ కాలనీవాసులకు ఈ గణేష్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి ధనమ్మ, తోట జ్యోతి, దుర్గ, రజిని, జ్యోతి, హిందూ, నారపరెడ్డి, ఎం నరసింహారావు, ఎం నాగరాజు, కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యానగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**కోదాడ, ఆగస్టు 30 (క్రైమ్ మిర్రర్): :** నాలుగవ రోజు పట్టణంలోని విద్యానగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండపం వద్ద మహిళలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎర్నేని కుసుమ వెంకటరత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కపూజా కార్యక్రమాలు విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రజలు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నామని ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమంలో 4 వేల మంది పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. మా విద్యానగర్ కాలనీవాసులకు ఈ గణేష్ ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి ధనమ్మ, తోట జ్యోతి, దుర్గ, రజిని, జ్యోతి, హిందూ, నారపరెడ్డి, ఎం నరసింహారావు, ఎం నాగరాజు, కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అంకిత భావానికి మారుపేరు అబ్దుల్ హాఫీజ్

**-12 ఏళ్లు ఉపాధ్యాయునిగా 18 ఏళ్లు సబ్ ట్రెజరీ అధికారిగా సేవలు**

**-30 ఏళ్ల సర్వీస్ అనంతరం నేడు పదవి విరమణ**



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఉమ్మడి ఖమ్మం జిల్లా వర రామచంద్రపురంలో ఓ సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన షేక్ అబ్దుల్ హాఫీజ్ ఉపాధ్యాయునిగా ట్రెజరీ అధికారిగా 30 ఏళ్ల ఉద్యోగ జీవితం పూర్తి చేసి నేడు విరమణ చేయుచున్నారు. ఆయన ప్రాథమిక విద్య అంతా వర రామచంద్రాపురం లో పూర్తి చేయగా ఏడు నుండి పదవ తరగతి వరకు ఖమ్మం నయ బజార్ హైస్కూల్లో చదివారు. అనంతరం ఖమ్మం శాంతి నగర్ ఎస్ఆర్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం పూర్తి చేసి ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో హైదరాబాద్ షాద్ నగర్ కాలేజీలో బిఈడి చేసిన అనంతరం డీఎస్సీలో ఎస్జీటీగా ఎంపికైనారు. మొదట ఎస్జిటి ఉపాధ్యాయునిగా కొత్తగూడెం రామవరం ప్రాథమిక పాఠశాలలో పనిచేశారు. అనంతరం బదిలీపై ఖమ్మం మోమినాన్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేశారు. అనంతరం పదోన్నతితో స్కూల్ అసిస్టెంట్ గా కూసుమంచి మండలం నేలపట్లలో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పనిచేశారు. అదే సమయంలో గ్రూప్- 2 ఎంపికై ట్రెజరీ శాఖలో సీనియర్ అకౌంటెంట్ గా ఇల్లెందులో పనిచేశారు. పదోన్నతిపై మహబూబాబాద్ సబ్ ట్రెజరీ అధికారిగా జిల్లా కార్యాలయంలో అత్యధిక కాలం 8 ఏళ్లు పనిచేశారు. 2024 జులై లో నేలకొండపల్లి సబ్ ట్రెజరీ గా బాధ్యతలు నిర్వర్తించారు. సరిగ్గా నేలకొండపల్లిలో సంవత్సరం పనిచేసి ఉద్యోగ ఉపాధ్యాయ రిటైర్డ్ ఉద్యోగుల అభిమానం చూరగున్నారు. 30 ఏళ్ల ఉద్యోగ జీవితంలో 12 ఏళ్లు ఉపాధ్యాయ వృత్తిలో 18 ఏళ్లు సబ్ ట్రెజరీ ఉద్యోగిగా విశేష సేవలు అందించారు. 2025 ఆగస్టు 15న ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం అందుకున్నారు. నేడు పదవి విరమణ చేయుచున్నారు.